నిర్లక్ష్యమే ..నిప్పురాజేస్తోంది..!

-షార్ట్‌సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు అవసరం
-గృహాలు,ఆఫీసుల్లో అదనపు లోడ్ పడకుండా చూసుకోవాలి
-ప్రతియేటా విద్యుత్ తీగల తనిఖీ ..
-లైసెన్స్‌డ్ ఎలక్ట్రీషియన్‌తో మరమ్మతులు చేయించాలి
-ఐఎస్ఐ మార్కు విద్యుత్ తీగలు .స్విచ్ బోర్డులనే వాడాలి

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: ఈమధ్యకాలంలో ప్రతి ఇంట్లో, కార్యాలయంలో గృహోపకరాలు ఎక్కువైపోయాయి. అన్నీ ఉన్నాయంటే ..ఇక ఆఇళ్లలో కానీ, కార్యాలయాల్లోగానీ విద్యుత్ వాడకం కూడా ఎక్కువగానే ఉంటుంది. సాధారణంగా షార్ట్ సర్క్యూట్ గురించి వినిఉంటాం. మనం రోజు వాడే డివైజ్‌లల్లో ఆపరేటింగ్ కరెంట్ అనుకున్న యాంపియర్ల కంటే ఎక్కువ మించితేషార్ట్ సర్క్యూట్ అయ్యేవకాశం ఉంది. దీంతో పెను ప్రమాదాలు సంభవిస్తున్న సందర్భాలు ఉన్నాయి. అందుకే విద్యుత్ విషయంలో ఎలాంటి పొరపాటు చేయకచూడదు. అలాగే మార్కెట్ లోతక్కువ ధరలకు లభిస్తున్న ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లు ఇతర నాణ్యత లేని ఎలక్ట్రికల్ వస్తువులు వాడితే షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నాయని విద్యుత్‌రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధర తక్కువగా ఉందని ఇళ్లలో ఇష్టానుసారంగా గృహోపకరణాలు వాడితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ముఖ్యంగా వేసవిలో షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలుపుతున్నారు. లోడ్ ఎక్కువ పడుతుంది అనుకున్నప్పుడు ముందే జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలు నివారించవచ్చునని తనిఖీ అధికారులు సూచిస్తున్నారు. గృహాలు, ఆఫీసులల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోలంటున్నారు. ముఖ్యంగా వేసవిలో వాణిజ్య కేంద్రాలు, దుకాణాలు, బహుళ అంతస్తులు,గోదాలులతోపాటు గృహాల్లో షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మాల్స్ ,వాణిజ్యసముదాయాల్లో రాత్రి మూసివేసే ముందు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయా లని అధికారులు సూచిస్తున్నారు.ప్రతి సంవత్సరం గృహాలు,ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో విద్యుత్ వైర సింగ్

సిస్టమ్‌ను లైసెన్స్ తీసుకున్న టెక్నీషియన్లతో తనిఖీ చేయించుకోవాలని తెలుపుతున్నారు. నగరంలో చాలావరకు ఇళ్లలో ఏళ్లతరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్‌బాక్సులు పాతవే వాడుతుండటంతో తీగలపై అదనపు లోడ్‌పడి విద్యుత్ తీగలు కాలిపోయే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

లోడ్‌కు తగినట్లు వినియోగం ఉండాలి ..

విద్యుత్ కనెక్షన్ ఉన్నచోట లోడ్ అనుమతి వరకే వినియోగించాలి. లోడ్‌పెరిగితే విద్యుత్ తీగలు కాలిపోయే ప్రమాదం ఉంది. ఎండలో విద్యుత్ తీగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ వేడికి తీగలపై ఉన్నరబ్బర్ మొత్తబడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. గృహాలు, ఆఫీసుల్లో విద్యుత్ పనులను లైసెన్స్ పొందిన కాంట్రాక్టర్లతో చేయించుకోవాలి. తరుచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి. ఎర్తింగ్ సమగ్రంగా ఉండేలా చూసుకోవాలి. ఏదైనా విద్యుత్ ఘాతమైతే ఎర్తింగ్ ఉండటం వల్ల ఎంసిబి ట్రిప్ అయి సరఫరా నిలిచిపోతుంది. విద్యుత్ వైరింగ్‌ను 4 చ.మిల్లీమీటర్ల మందం కలిగిన తీగలు ఇళ్లలో వినియోగించుకోవాలి.విద్యుత్ తీగలకు అతుకులు లేకుండా చూసుకోవాలి. అతుకుల తీగలతో లోడ్ పెరిగినప్పుడు స్పార్క్స్ వచ్చి ప్రమాదాలకు కారణమవుతాయి.

వైరింగ్‌లో జాగ్రత్తలు తప్పనిసరి ..

విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన ఎలక్ట్రానిక్ సామాగ్రి ఉపయోగించాలి. ఉదా: 10యాంప్స్ విద్యుత్ ఉపయోగించే చోట 20యాంప్స్ విద్యుత్ భారంపడే పరికరాలు వినియోగిస్తే తీగలు కాలిపోతాయి. నాసిరకం వల్ల విద్యుత్ వృధాఅవుతుంది. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఇంట్లో ,చిన్న వాణిజ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాల కోసం సరిపడినంత ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ, ఉష్ణోగ్రత ఎర్తింగ్ సిస్టమ్‌పై ఆధారపడుతోంది. ఎండ కాలంలో రక్షణ పరికరాలు సరిగ్గా పనిచేయాలంటే ఎర్తింగ్ సరైన పద్ధతిలో ఉంచేందుకు నీరు,దొడ్డు ఉప్పు వినియోగించాలి. గృహాలు, కార్యాలయాల్లో విద్యుత్‌వాడేందుకు మూడు పిన్నుల ప్లగ్‌లు, సాకేట్లు మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్‌బోర్డుకు ఎక్కువ ప్లగ్‌లు ఉపయోగిస్తే లోడ్ పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకోవాలి. అందుకు తగినట్లు వైరింగ్ ఏర్పాటు తర్వాతే ఏసీలు, వాటర్ హీటర్స్ ,మైక్రో ఓవెన్ ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు వినియోగించుకోవాలి. విద్యుత్ స్థంబాల నుంచి మీటర్ వరకు ఉండే సర్వీస్ వైర్లను రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చుకో వాలి. సింగిల్ ఫేజ్ సర్క్యూట్‌లో ఫేజ్, న్యూట్రన్, ఎర్త్, వైర్లు సమానపరిణామంలో ఉండేలా చూసుకోవాలి. రక్షణ పరికరాలైన ఎంసిబి (మైక్రో సర్క్యూట్ బ్రేకర్) ఎంసిబి (కరెంట్ కంట్రోలర్ బ్రేకర్) ఫ్యూజులు బైపాస్ చేయకూడదు. లైటింగ్ సర్క్యూ ట్ కొరకు 30మిల్లీ యాంప్స్ ఈఎల్‌సిబి, ఆర్‌సి సిబి పవర్ సర్క్యూట్‌లో 100మిల్లీ యాంప్స్ ఈఎ ల్‌సిబి, ఆర్‌సిసిబి వినియోగించాలి.

నగరంలో ఆరుగురి ఇన్స్‌పెక్టర్ల బదిలీ

తార్నాక, నవంబర్ 11 ప్రభాతవార్త: నగరంలో ఆరుగురి ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ సోమవారం ఉత్వర్వూలను జారీ చేశారు. లాలాగూడ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న పైల్ల కరుణాకర్‌రెడ్డి సీసీఎస్‌డిడిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో మల్టిజోన్.. 2లో వెయిటింగ్‌లో ఉన్న కొలమాల రఘుబాబును పోస్టింగ్ ఇచ్చారు. అఫ్జల్‌గంజ్ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న జి.లింగేశ్వర్‌రావును సీసీఎస్ డిడీగా బదిలీ చేశారు. మల్టిజోన్‌లో వెయిటింగ్‌లో ఉన్న నునావత్ రవిని అఫ్జల్ గంజ్ ఇన్స్‌పెక్టరగా బదిలీ చేశారు. అదేవిదంగా కాలం సతీష్ రెడ్డిని సైబర్ క్రైం ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. సీసీసీలో ఉన్న పల్లెపద్మను సీసీఎస్‌డీడిగా బదిలీ చేశారు.

ఇంటి అద్దె కట్టలేదని యువతిపై కత్తితో దాడి

హైదరాబాద్ నవంబరు11,ప్రభాతవార్త : ఇంటి అద్దె కట్టలేదని యువతిపై కత్తితో దాడి చేసిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం...అత్తాపూర్ పరిధిలోని హసన్ నగర్‌లో అద్దెకు ఉంటున్న ఓ కుటుంబ గత కొన్ని రోజులుగా ఇంటి అద్దె చెల్లించడం లేదని దీంతో యజమాని కరెంట్ కట్ చేయడంతో యాజమాని బాధిత కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణకు దారితీసింది.మాట మాట పెరగడంతో యాజమాని కోపంతో అద్దెకు ఉంటున్న కుటుంబంపై కత్తితో దాడి చేయడంతో యువతికి త్రీవ గాయాలయ్యాయి.దీంతో యువతిని హుటాహుటిన ఆసుపత్రి తరలించారు.స్థానికులు పోలీసులకు ఫీర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

పెళ్లి పేరుతో మోసం చేసిన యువకుడిపై కేసు

హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త 'నీ భర్త చనిపోయాడు కదా.. కొత్త జీవితం ఇచ్చి పెళ్లి చేసుకోవడంతో పాటు నీ పిల్లల్ని కూడా బాగా చూసుకుంటానని' మాయమాటలు చెప్పాడు. రెండేళ్ల పాటు ఆమెను శారీరకంగా వాడుకున్న తర్వాత ముఖం చాటేశాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వెంకటగిరి ప్రాంతంలో నివాసం ఉంటున్న మహిళ(36) భర్త మూడేళ్ల క్రితం చనిపోయాడు. పెద్ద కొడుకు ఆమె తల్లిదండ్రులవద్ద ఉండగా చిన్నకొడుకు ఆమెతో పాటే ఉంటున్నాడు. కాగా, రెండేండ్ల క్రితం అదే ప్రాంతంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఇమ్రాన్(28) అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుని నీకు కొత్త జీవితం ఇస్తానంటూ నమ్మబలికాడు. నీ పిల్లలను బాగా చూసుకుంటా అంటూ మాయమాటలు చెప్పడంతో ఆమె ఇమ్రాన్‌కు దగ్గరయింది. మహిళను శారీరకంగా వాడుకున్న ఇమ్రాన్ ఇటీవల ముఖం చాటేయడం ప్రారంభించాడు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటావంటూ రెండ్రోజుల క్రితం ఆమె గట్టిగా నిలదీయడంతో నిరాకరించడంతోపాటు ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు సోమవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడు ఇమ్రాన్ మీద బీఎన్ఎస్ 69, 74 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హుస్సేన్ సాగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

బేగంపేట నవంబరు 11,ప్రభాతవార్త హుస్సేన్ సాగర్ జలాల్లో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఎదురుగా నీటిలో ఒక గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైంది.ఈ సంఘటనపై సచివాలయం పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదైంది.పోలీసులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఈ నెల 9వ తేదీన కానిస్టేబుల్ కరుణాకర్,హెచ్‌జీ నాగూర్‌లు విధి నిర్వహణలో ఉన్న సమయంలో ట్యాంక్‌బండ్ అల్లూరి సీతారామారాజు విగ్రహం ఎదురుగా హుస్సేన్ సాగర్ జలాల్లో ఒక గుర్తు తెలియని పురుషుని మృతదేహం నీటిపై తేలుతుందని స్థానికులు ఫిర్యాదు చేసారన్నారు.వెంటనే స్థలానికి చేరుకుని అదే స్థలంలో నీటిపైన తేలియాడుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు.ఈ సమాచారాన్ని సచివాలయం పీఎస్ ఇంచార్జ్‌కు సమాచారం అందించారు.అనంతరం గజ ఈతగాడు శివ బృందం సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసుకు వచ్చి అతని వద్ద ఎమైనా ఆధారాలు లభించకపోవడంతో స్థానికంగా మృతుని గురించి ఆరాతీసారు.అయినా అతని ఆచూకి తెలియలేదు.మృతుడు ఎత్తు 5.6అడుగులు ఉంటాడని,క్రీం కలర్ చెక్ షర్టు,బ్లాక్ కలర్ జీన్స్,బ్రౌన్ కలర్ లెదర్ బెల్ట్,వెనుక భాగంలో రెండు పుట్టు మచ్చలు ఉన్నాయన్నారు.మృతదేహాన్ని గాంధీ మార్చురీలో బద్ర పరిచినట్లు మృతుని గుర్తించిన వారు సచివాలయం పోలీస్‌స్టేసన్‌లో సంప్రదించాలని కోరారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై జరిగిన దాడిని ఖండించిన టిఎన్‌టిజిఓ కేంద్ర సంఘం

గోషామహల్,నవంబర్ 11ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు వెళ్లిన ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్(ఐఎఎస్)పై రైతుల పేరుతో దాడిన్ని తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీలు తీవ్రంగా ఖండించారు.దాడికి నిరసనంగా 12వతేదిన మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కార్యాలయాల వద్ద ఉద్యోగులందరూ నల్లబాడ్జిలు ధరించి విధులకు హాజరై నిరసన చేపడుతామన్నారు.

కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు

,శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో రెండవ కార్తీక సోమవారం సందర్భంగా దీపాలు వెలిగించిన దృశ్యం.

బేగంపేట నవంబరు 11,ప్రభాతవార్త సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి కూడా భక్తులతో పాటు ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించారు.ఈ సందర్భంగా ఆలయం మొత్తం కార్తీక దీపాల వెలుగులో ధగ ధగ మెరిసిపోయింది.ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

సర్వే సమర్థవంతంగా నిర్వహించేందుకు నోడల్ ఆఫీసర్లు

-30 సర్కిళ్లకు 10మంది అధికారుల నియామకం
-ఒక్కో అడిషనల్ కమిషనర్‌కు మూడు సర్కిళ్ల బాధ్యత

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి జీహెచ్‌ఎంసీ కొన్ని కొత్త చర్యలు తీసుకుంది. మొత్తం 30 సర్కిళ్లకు 10 మంది నోడల్ ఆఫీసర్లను నియమిస్తూ, వారి కింద మూడు సర్కిళ్ల చొప్పున వీరికి బాధ్యతలను అప్పగించింది. ఈ చర్య వల్ల సర్వే ప్రక్రియ మరింత పారదర్శకంగా నిర్వహించబడుతుందని వెల్లడించింది.

సర్కిళ్ల వారీగా నియమించబడిన నోడల్ ఆఫీసర్లు :
1. అడిషనల్ కమిషనర్ ఎస్. సరోజ (కాప్రా, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్) 2. అడిషనల్ కమిషనర్ ఎస్. పంకజ (హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్) 3. అడిషనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్ (సంతోష్ నగర్, చాంద్రా యణగుట్ట, ఫలక్ నుమా) 4. ఎస్టేట్ ఆఫీసర్ వై. శ్రీనివాస్ రెడ్డి (మలక్ పేట, చార్మినార్, రాజేంద్రనగర్) 5. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ శరత్ చంద్ర (మెహదీపట్నం, కార్వాన్, జూబ్లీ హిల్స్) 6. కే. సత్యనారాయణ లీగల్, ఎలక్ట్రిసిటీ అడిషనల్ కమిషనర్ (గో షామహాల్, ముషీరాబాద్, అంబర్ పేట) 7. చీఫ్ ఎగ్జామినర్ అకౌంట్స్ వెంకట్ రెడ్డి (యూసుఫ్ గూడ, శేరి లింగంపల్లి,చందానగర్) 8. అదనపు కమిషనర్ (అడ్వర్‌టైజ్‌మెంట్స్) వేణుగోపాల్ రెడ్డి (పటాన్ చెరు, మూసాపేట, కూకట్‌పల్లి)9. అడిషనల్ కమిషనర్ శానిటేషన్ సీఎన్ రఘు ప్రసాద్ (కుత్బుల్లాపూర్, గాజులరామారం) 10.అడిషనల్ కమిషనర్ స్పోర్ట్స్ ఎన్. యాదగిరి రావు (అల్వాల్, బే గంపేట, సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఉప్పల్) లను నియమించారు.

మీరాలంమండిలో మహా అన్నకూట్ మహోత్సవం



యాకుత్‌పుర, నవంబరు 11 ప్రభాతవార్త : మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలంలో ఆవరణలో కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 15వ తేదీన మహా అన్నకూట్ మహోత్సవాన్ని నిర్వహించ నున్నామని మందిరం కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్య వెల్లడించారు. సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,తులసీ పూజ ,సహస్ర దీపాలంకరణ,మహా నైవేద్యం,పంచహారతి కార్యక్రమాలు దేవాలయంలో జరగుతాయని ఆయన తెలిపారు.15వ తేదీ రాత్రి 7.15 గంటలు నుంచి మహా అన్నకూట్ వితరణ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలియజేశారు.



హైదరాబాద్ వార్త

ప్రజాసమస్యల పరిష్కారారికే ప్రజావాణి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కరించడానికే ప్రజావాణి కార్యక్రమాన్ని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈమేరకు సోమావారం జిహెచ్ ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మేయర్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి విజ్ఞప్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన అర్జీలను జాప్యం లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అర్జీదారులకు తెలిపారు. అధికారులు సమస్యల పరిష్కారానికి సరియైన దారి వెతకాలని, అర్జిదారులను కార్యాలయం చుట్టూ తిప్పవద్దని సూచించారు . డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు విశేష కృషి చేయాలన్నారు. ఎప్పటి కప్పుడు విన్నపాలను సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 43 విన్నపాలు రాగా అందులో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 26 ఫిర్యాదులు రాగా, హెల్త్ 4, ఈ.ఎన్.సి విభాగానికి 3, ట్యాక్స్ సెక్షన్, యు.బి.డి, ఎఫ్.ఏ విభాగాలకు రెండు చొప్పున, లీగల్, లేక్స్, హెచ్.ఎం. డబ్ల్యు. ఎస్.ఎస్.బి, ఎల్.డబ్లు,ఎస్ విభాగాలకు ఒకొక్క ఫిర్యాదు చొప్పున వచ్చాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక, పంకజ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, సుభద్ర దేవి, సిసిపి శ్రీనివాస్, సీఈ భాస్కర్ రెడ్డి, అడిషనల్ సి సి పి గంగాధర్, లేక్స్ ఎస్ ఈ నారాయణ, సిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ పద్మజ, వెటర్నరీ చీఫ్ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ తదితరులు

సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పక్కాగా జరగాలని అందకు ప్రజలకు సహకరించాలని అదిశగా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఆదేశించారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కదిరవన్ పలనితో కలసి ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై 184 దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 184 దరఖాస్తులు రాగా గృహ నిర్మాణ శాఖ కు 133, పెన్షన్లు15, జిల్లా ఉపాధి కల్పనాధికారి10, డిఇఓ 8, రెవెన్యూ 9, ఇతరులు 9 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటచారి, ఆర్డిఓలు రామకృష్ణ, సాయిరామ్, అధికారులు జి ఆశన్న, పవన్ కుమార్, డాక్టర్ సురేందర్,ఇలియాజ్ అహ్మద్, ఒడ్డెన్న, ఆర్. రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

ఆరాంఘర్‌లో భారీ అగ్నిప్రమాదం

-పొగతో వాహనదారులు ఉక్కిరిబిక్కిరి
-భారీగా ఆస్థి నష్టం ..

అత్తాపూర్ నవంబరు11,ప్రభాతవార్త : ఆరాంఘర్ చౌరస్తా నుండి శివంరాపల్లి రామలయం వెళ్లే రహదారిలో ఉన్న ఓ స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం సంభంవించి భారీ ఎత్తున మంటలు,పోగలు ఎగిసిపడిన సంఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పక్కనే పెట్రోల్ బంక్,మిగతా వ్యాపార సముదాయాలు ఉండడంతో స్థానికులు బయాందోళనకు గురైయ్యారు.మెహిదీపట్నం నుండి ఉప్పల్ వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్ జాయ్ నెలకొంది.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,ఫైర్ సిబ్బంది దాదాపు 3 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఘటనను పలువురు అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించారు.ఈ ఘటనలో భారీ ఆస్తి నష్టం వాటిలిందని ఎలాంటి ప్రాణనష్ట జరిగలేదని పోలీసులు వెల్లడించారు.యజమానిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గతంలోనూ అగ్ని ప్రమాదం...

ఆరు నెలల క్రితం కూడా ఇదే గోదాంలో అగ్రిప్రమాదం చోటుచేసుకోవడంతో అధికారులు యాజమాన్యని హెచ్చరించారు.అయినా పట్టించుకోకుండా స్క్రాప్ గోదాంను యాధావిధిగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహించడంతో స్థానికంగా ఉన్న వ్యాపారులకు మరియు ,యజమానులకు భారీగా ఆస్తినష్టం వాటిలింది.దీంతో ఇలాంటి గోదాలాపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సర్వే పేరుతో ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోంది

: ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంబర్ 11 ప్రభాతవార్తః ప్రజల అవసరాలను దృష్టిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి బన్సీలాల్‌పేట డివిజన్‌లోని బండమైసమ్మనగర్ డీ క్లాస్‌లో రూ. 71లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. అనంతరం బన్సీలాల్‌పేట మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను సందర్శించారు. నిర్వహణ పట్ల స్థానికులు పలు ఫిర్యాదులు చేశారు. లైట్లు సక్రమంగా వెలగడం లేదని, టాయిలెట్‌ల నుంచి తీవ్ర దుర్వాసన వస్తున్నట్లు వివరించారు. అధికారులను పలిచి నిర్వహణ పట్ల జాగ్రత్తలు తీసు కోవాలని అదేశించారు. నగరంలోనే మొట్ట మొదటి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించామని, నిర్వహణ ఇలాగే ఉంటుందాని అధికారులను ప్రశ్నించారు. అనంతరం బోయగూడలో గల గాంధీ ఆస్పత్రికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని సందర్శించారు. హాస్టల్ లో ఉన్న విద్యార్థుల సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 400 మంది నర్సిం గ్ విద్యార్థులు ఉన్న కాలేజీలో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నిధులను మంజూరు చేయిస్తానని చెప్పారు. నర్సింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన సర్వే తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం అబాసుపాలతుందని తెలిపారు. కులాల వారీగా జనాశాను గుర్తించేందుకు చేపట్టిన కులగణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశించారు. సర్వేలో అడుగుతున్న అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ప్రజలను మభ్యపెట్టి, కాలయాపన చేయడానికే సర్వే జరుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, కాలేజీ ప్రిన్సిపాల్‌భారతి, టీఎస్ఎండీసీ డీఈ అజయ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ డీసీ సమ్మయ్య, ఈఈ సుదర్శన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

గ్రేటర్‌లో 1.58లక్షల కుటుంబాల్లో సర్వే పూర్తి

సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసి పరిధిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఇప్పటి వరకు 1,58,150 కుటుంబాల సర్వే పూర్తి చేశారు. ఈ సర్వే కోసం మొత్తం 19,218 ఎన్యుమలేటర్లను న

15న హైపెక్స్-2024 పేరిట ఎగ్జిబిషన్

సైఫాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త: పిలాటెలిక్ అండ్ హాబీస్ సొసైటి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి 17 వరకు రెడ్ హిల్స్‌లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్టీసిసిఐ)లో 'హైపెక్స్-2024' పేరిట తపాలా స్టాంపులు, నాణేలు, పేపర్ కరెన్సీ, పురాతన వస్తువులతో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని సొసైటి కార్యదర్శి సాగి శ్రీనివాస్ రాజు తెలిపారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో మొత్తం 60 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఇండస్ట్రీస్ ప్రతినిధి సురేష్‌కుమార్ సింఘాల్, హైదరాబాద్ చీఫ్ పోస్ట్ మాస్టర్ వై.ప్రసాదులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని, 17వ తేదీ సాయంత్రం ముగింపు కార్యక్రమానికి ప్రముఖ కాయిన్ కలెక్టర్ రాజారెడ్డి, వై.ప్రసాద్‌లు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో వికాస్ లఖోటియా, ఎస్. శ్రీకాంత్, బద్దం సంతోష్‌రెడ్డి, మణికిరణ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

13న మంగళ కౌశిక ద్వాదశి మహోత్సవాలు

బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న హరినాథ్

సైఫాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీన మంగళ కౌశిక ద్వాదశి పురస్కరించుకుని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలోని ఐదు కేంద్రాలలో ద్వాదశి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ హరినాథ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం హిమాయత్‌నగర్‌లోని తిరునిలయం లోగల పరిషత్ కార్యాలయంలో ఆయన బ్యానర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, సురేందర్, చక్రధర్, సుధాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం : జంపన



1వ వార్డు పెద్ద తోకట్ట ఉమా మహేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 11 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి పెద్ద తోకట్టలో ప్రసిద్ధిగాంచిన ఉమా మహేశ్వర ఆలయంలో ప్రతి ఏటా కార్తీక మాసంలో లక్ష దీపోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. సోమవారం బోయిన్‌పల్లిలోని ఉమా మహేశ్వర ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ముప్పిడి మధుకర్, వి.ఆర్. ఆసుపత్రి ఎండి నందకిషోర్, నాయకులు ముఖేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో "వీరశైవ లింగాయత్ లింగబలిజ"గా రాయించాలి

తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్

హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కులగణన సర్వేలో రాష్ట్రవీరశైవ లింగాయత్ –లింగబలిజలు తప్పకుండా తమ కులం పేరు "వీరశైవ లింగాయత్ లింగబలిజ"గా రాయించాలని తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ మాడపు వీర మల్లేష్ అధ్యక్షులు బెనకడ హనుమంతు, జనరల్ సెక్రటరీ మల్కాపురం శివకుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వీరశైవ, లింగాయత్, లింగబలిజ పేర్లతో రకరకాలుగా ఉన్నాయని దీంతో రాష్ట్రంలోని వారిని వేర్వేరుగా చూసే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈనేపథ్యంలో సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌లో వీరశైవ లింగాయత్ లింగబలిజ కోడ్ 115గా నిర్ణయించబడిందని కావున అందరూ వీరశైవ లింగాయత్ లింగబలిజగా రాయించాలన్నారు. ఈసర్వే వల్ల రాష్ట్రంలో ఏవర్గం వారు ఎంతమంది ఉన్నారో తేలుతుందని దీంతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆలూరి ఈశ్వర్ ప్రసాద్, కోట గుండప్ప, పాసరం శ్రీనివాస్, రాజకుమార్ పాల్గొన్నారు.

దివిజన్ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, నవంబర్ 11 ప్రభాతవార్త: మోండా మార్కెట్ డివిజన్‌లో జరపాల్సిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కంటోన్మెంట్ శ్రీగణేష్ జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కోరారు. సోమవారం జోనల్ కమిషనర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మోండా మార్కెట్ డివిజన్‌లో మౌళిక సదుపాయాలు, కనీస అవసరాలు కల్పించడంలో గత పాలకులు విమలమయ్యారని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు అధికంగా ఉన్నాయని వివరించారు. రూ. 2.70 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడం కోసం నివేధికను సమర్పించారు. ఇందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులు క్రీడా రంగాల్లో దృష్టి సారించాలి

బంగారు పథకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి, నవంబర్ 11ప్రభాతవార్త: విద్యతోపాటు క్రీడ రంగాలలో దృష్టి సారించాలని ఎగ్జిబిషన్ సొసైటి సభ్యులు రంగారెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కళాశాల చాంపియన్ షిప్ క్రీడ పోటిలలో సర్దార్ పటేల్ కళాశాలకు చెందిన విద్యార్థులు9బంగారు పథకాలు, వెండి పథకాలు13, క్యాంస పథకాలను సాధించారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

సైఫాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త: ఆటో, ట్యాక్సి డ్రైవర్ల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13వ తేదీ నుంచి 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ ఆటో అండ్ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ ఐక్య కార్యాచరణ సమితి తెలిపింది. సమితి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆటో, రవాణా డ్రైవర్ల సమస్యలపై జరిగిన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న బిపిటిఎంఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.పెంటయ్యగౌడ్ మాట్లాడుతూ ఉపాధిని దెబ్బతిస్తున్న ఓలా, ఉబర్, రాపిడ్, యారి బైకుల అక్రమ వ్యాపారాన్ని తక్షణమే రద్దు చేయాలని, అలాగే మహాలక్ష్మి పథకంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, వెంటనే ఆటో మీటర్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలని, ప్రైవేటు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు

సదస్సులో మాట్లాడుతున్న రవిశంకర్

అన్ని జిల్లాల్లో ఆటోలకు పార్కింగ్ స్థలాలను కేటాయించాలని వారు కోరారు. ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లో వేలాది మంది డ్రైవర్లతో 'మహాధర్నా' నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సదస్సులో వివిధ ఆటో యూనియన్ నాయకులు యాదగిరి, రవి, ఈశ్వర్, కిషన్, రవికుమార్, శ్రీధర్‌రెడ్డి, వజ్రలింగం, సాయిలు, శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. 2

సర్వేకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలి : కమిషనర్

బండ్లగూడ కార్పోరేషన్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర.

నార్సింగి, నవంబర్ 11 ప్రభాతవార్త : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 14.వ డివిజన్ కపిల్‌నగర్, 15.వ,డివిజన్ లక్ష్మీనగర్, 16.వ,డివిజన్ సాయిరాం నగర్ కాలనీలలో జరుగుతున్న సర్వేను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పతకాలను ఈ సర్వే వివరాల ఆధారంగానే వర్తింపచేస్తారని పేర్కొన్నారు. అర్హులైన వారికి పించన్లు, రేషన్ కార్డులు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇన్యూమరేటర్లు ప్రతీ ఇంటిని వదులకుండా సర్వే చేయాలని, కుటుంబ సభ్యుల వివరాలన్నింటిని నమోదు చేయాలని సూచించారు. మీరు చేసే సర్వే ఆధారంగానే పేదలకు మేలు జరుగుతుందని, పక్కా సమాచారంను నమోదు చేయాలని తెలిపారు. బండ్లగూడ కార్పోరేషన్‌లో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే సజావుగా సాగుతుందని, పది రోజుల వ్యవధిలో పూర్తి అవుతుందని కమీషనర్ వివరించారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జూకంటి అనీల్‌కుమార్

ప్రసంగిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జూకంటి అనీల్‌కుమార్

చిక్కడపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జూకంటి అనీల్‌కుమార్ అన్నారు. విద్య, ఆరోగ్యవంతమైన పోటీ, సమాజిక అంశంపై అవగాహన వల్ల సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. సోమవారం చిక్కడపల్లి పెండేకంటి వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం మూట్‌కోర్టు పోటీలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ అనీల్‌కుమార్ హాజరై ప్రసంగించారు. వాసవీ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి ఎం.ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జస్టిస్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవృత్తిలో వృద్ధి చెందాలంటే పటిష్టమైన న్యాయశాస్త్ర సాధన చాలా అవసరమని అన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన నల్సార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.వాసంతి మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం, న్యాయస్థాన కట్టుబాట్ల గురించి వివరించారు. మూట్‌కోర్టు పోటీల వల్ల వాద ప్రతివాదాలను మెరుగు పరుచుకోవచ్చునని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయవిభాగం డీన్ డాక్టర్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన విద్యా సాధన అవలంభించుకోవాలనానరు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు వివిధ అంశాలలో రాణిచిన వారికి బహుమతులు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.అరవింద, అధ్యాపకులు, న్యాయవిద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు, నాయకులకు గుర్తింపునిచ్చేది ఒక్క బిజెపినే

-రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త: అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు గుర్తింపునిచ్చే పార్టీ ఒక్క భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం డాక్టర్ కె.లక్ష్మణ్ బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమితులైన సందర్భంగా గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్ నేతృత్వంలో ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, నేతలు జి.శ్రీకాంత్, ఎం. ఉమేశ్, పి.నర్సింగరావు, ఎం.శ్రీనివాసరావు, జి.బాలకృష్ణ, వి.నవీన్‌కుమార్, డి.సత్యం, డబ్ల్యుడి ఆనంద్‌రావు, వైట్ రాజు, హనుమంతు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

హైదరాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త: తట్టిఅన్నారం హనుమాన్ నగర్ సంక్షేమం సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో కొత్తకమిటీని కాలనీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అధ్యక్షులుగా పి. భానుచందర్, ఉపాధ్యక్షులుగా డి.భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పి.రామకృష్ణ, కోశాధికారిగా ఈ.సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్. రాము, గౌరవ సలహాదారుగా కె.రమేష్, సలహాదారులు పి.కోటేశ్వర్‌రావు, డి.సుధాకర్‌లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు భానుచందర్ మాట్లాడుతూ కాలనీవాసులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

గుణాత్మక విద్యకు బాటలు వేసిన ఆద్యుడు అబ్దుల్ కలాం ఆజాద్ : ఆచార్య రావుల కృష్ణ

తొలివిద్యాశాఖమంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆచార్య రావుల కృష్ణ, తదితరులు

శేరిలింగంపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి, విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలిబాటసారి అబ్దుల్ కలాం ఆజాద్ చిరస్మరణీయులని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యూకేషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ విభాగం ప్రముఖులు ఆచార్య రావుల కృష్ణ అన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యాశాఖామాత్యులు, భారత రత్న అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యూకేషన్, సాంకేతిక విభాగం ప్రతినిధి ఆచార్య రావుల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పి.అనురాధ, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జిల్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతికి తరగని సంపద కళలు

-ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త : ప్రపంచంలోని ప్రతీజాతికి ఆయా కళలు తరగని సంపద అని, అలాంటి కళలను కాపాడుకోవడానికి అందరూ తమవంతు బాధ్యతగా కృషిచేయాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వింజమూరి కృష్ణకుమార్ నిర్వహణలో నేత్రపర్వంగా జరిగిన మహతి ఆర్ట్స్ 21 వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి. రమణాచారి గౌరవ అతిథులు డి.రాఘవాచారి, ఎం.రవి కుమార్, సుదర్శన్, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డా. ఎస్.కె.వెంకటాచార్యులు, వి.కృష్ణకుమార్ తదితరులతో జ్యోతిష్య ప్రపూర్ణ, జ్యోతిష విశారద డా. దాసిఇక లక్ష్మీ కామేశ్వరి, డా. ఎస్.కె.వెంకట చార్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ విద్యార్థులు గురువు వింజమూరిలక్ష్మి నేతృత్వంలో సుమధుర గాత్రంలో త్యాగరాజకీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, ముత్తుస్వామి దీక్షితార్ రచనలను ప్రమోద్, శ్రీనివాసరావు, మేఘన, దివ్యసాయి, అమూల్య, అలేఖ్య తదితరులు వీనులవిందుగా ఆలపించి ఆహుతులను మైమరపించారు. అనంతరం ఎస్.కె.వెంకట చార్యుల గాత్రకచేరి ఎంతగానో ఆకట్టుకుంది.

జిహెచ్ఎంసి ఐఆర్‌టీ టెండర్స్‌లో కోట్లది రూపాయల గోల్‌మాల్

తార్నాక, నవంబర్ 11 ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ ఐఆర్‌టీ టెండర్స్‌లో కోట్ల రూపాలయ గోల్‌మాల్ జరిగిందని పలువురు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఉన్నాతాధికారులు పెద్ద కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తు కోట్ల రూపాయల అవినీతికి తెరలేపారని వారు మండిపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఐఆర్‌టీ టెండర్లను సుమారు రూ. 30 కోట్ల రూపాయల వరకు టెండర్లను పిలిచేవారని పేర్కొన్నారు. ఇలాంటి టెండర్లలో అధికారులు పెద్ద కాంట్రాకర్లతో కుమ్మకై కొంత మంది కోసం అని 150 టెండర్స్ బదులుగా కేవలం 30 టెండర్లను మాత్రమే పిలువడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇలాంటి టెండర్లను గతంలో అధికారులు వార్డు ప్రకారం పిలిచే వారన్నారు. 30 టెండర్లను పిలువడంతో సుమారు రూ. 4 కోట్లు మేరకు అధికారుల చేతులు మారాయని కాంట్రాక్టర్ల ఆరోపిస్తున్నారు. ఇలాంటి అవకతవకలను అరికట్టి రూ. 4కోట్లను ఆదాచేయాలని కోరుతున్నారు. ఇలాంటి డెండర్లను పాతపద్ధతి ద్వారనే పిలువాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, కమీషనర్ స్పందించి ఇలాంటి టెండర్లను వార్డుల ప్రకారం పిలిచి అవ కతవకలు జరుగకుండా చూడాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి

ఎంపి గులాం అలీ ఖాటనాను కలిసిన సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్, నవంబరు 11 ప్రభాతవార్త : చార్మినార్ నియోజకవర్గం దారుషిఫా ప్రాంతానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసతల్ అలీ బాక్రీ జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందిన రాజ్య సభ సభ్యులు గులాం అలీ ఖాటనాను కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఆయనతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వినూత్నం వత్సలేంద్ర అభిమానికల నారీశక్తి నాట్యహేల : ఎస్.వేణుగోపాలాచారి

రవీంద్రభారతి, నవంబరు 11 ప్రభాతవార్త : వృత్తిరీత్యా అత్యున్నతస్థాయిలో ఉన్న తల్లి కూతుర్లు దువ్వూరి వత్సలేంద్ర, అభిమానికలు ప్రవృత్తిగా భారతీయ శాస్త్రీయ కళల్లో కూడా తమ ప్రత్యేకతను చాటుకొంటూ నారీశక్తిని నాట్యహేళతో నిరూపించుకోవడం విన్నూత్నమన్న కేంద్ర రాష్ట్ర మాజీ మంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి నిర్విరామంగా గంటన్నరకుపైగా నవజనార్ధన పారిజాతం, పేరిణి తాండవ నృత్యాలను అత్యంత అద్భుతంగా ప్రదర్శించి భారత్ వరల్డ్ రికార్డ్స్ కైవసంతో ప్రపంచస్థాయిలో తమ ప్రతిభను నమోదు చేసుకున్నారని వారికి శుభాభినందనలు తెలిపారు. జైజవాన్ జైకిసాన్ జైకళాకార్ కళాసంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరం వేదికగా సంస్థ అధ్యక్షుడు, భారత్ వరల్డ్ రికార్డ్స్ ప్రత్యేక ప్రతినిధి లయన్ డా. కె.వి.రమణారావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఎస్.వేణుగోపాలాచారి విశిష్ట అతిథులు పేరిణి నాట్య గురు బండి కుమారస్వామి, డా. కాంతిలాల్ జి.జైన్, శ్రీధర్ తదితరులతో కలిసి నవజనార్ధన పారిజాతం, పేరిణి తాండవ నృత్యాలను గంటన్నరకుపైగా నిర్విరామంగా ప్రదర్శించి భారత్ వరల్డ్ రికార్డ్స్ కైవసం చేసుకున్న నృత్యకళాకారులు దువ్వూరి వత్సలేంద్ర, కె.అభిమానికలను ఘనంగా సత్కరించి

భారత్ వరల్డ్ రికార్డ్స్‌ను కళాకారిణులు వత్సలేంద్ర, అభిమానికలకు అందజేస్తున్న వేణుగోపాలాచారి, కె.వి.రమణారావు, శ్రీధర్, డా. జైన్ తదితర అతిథులు

రికార్డ్ నమోదు పత్రాన్ని అందజేసి ప్రసంగించారు. ఈ ప్రదర్శనను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున న్యూఢిల్లీలో ప్రదర్శనకు తనవంతు కృషిచేస్తానని భరోసానిచ్చారు. భారతీయ శాస్త్రీయ నృత్యాలు మానసిక వికాసం, ఆరోగ్యానికి, ఉల్లాసానికి, జ్ఞాపకశక్తి పెరగడానికి, శరీరక దృఢత్వానికి ఎంతగానో తోడ్పడుతాయని, ప్రతీఒక్కరూ తమకు నచ్చిన కళలను తప్పక అభ్యసించాలని సూచించారు. ఇలాంటి మహోత్తర కార్యక్రమాలు నిర్వహిస్తున్న కె.వి.రమణారావును అభినందించారు.

బండ్లగూడ ప్రజల "దశాబ్దాల కల" నెరవేరినందుకు సంతోషంగా ఉంది : మేయర్

నార్సింగి, నవంబర్ 11 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ప్రజల దశాబ్దాల కల నా హయాంలో నెరవేరుతున్నందుకు చాలా సంతోషపడుతున్నానని మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ వద్ద రూ.6.50కోట్ల నిధులతో చేపట్టబోయే ఫిల్టర్‌బెడ్, వాటర్ పైప్‌లైన్ పనులను మేయర్ లతాగౌడ్, కార్పోరేటర్ రాము, మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు ప్రారంభించారు. జేసీబీ సహాయంతో అక్కడున్న చెట్లను తొలగించి, భూమిని చదును చేశారు. అనంతరం మేయర్ లతాప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ నేను బండ్లగూడ కార్పోరేషన్ మేయర్‌గా బాధ్యతలు తీసుకునే రోజు హిమాయత్ సాగర్ జలాశయం నీటిని బండ్లగూడ కార్పోరేషన్ ప్రజలకు తాగిస్తానని హామీ ఇచ్చానని, దాని కోసం గత ఆరు నెలలుగా అవిశ్రాంతంగా కష్టపడ్డానని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఫయీంఖాయ్‌ల సహకారంతో హిమాయత్ సాగర్ జలాలను స్థానిక ప్రజల అవసరాల కోసం వాడుకునే అనుమతులు తెచ్చి నా హామీని నెరవేర్చుకున్నానని వివరించారు. హిమాయత్ సాగర్ వద్దనే రూ.2. కోట్లతో ఫిల్టర్‌బెడ్‌లు నిర్మించి, నీటిని శుద్ధి చేయడం జరుగు

బండ్లగూడ కార్పోరేషన్‌లోని హిమాయత్‌సాగర్‌లో వాటర్ ఫిల్టర్ బెడ్‌ల పనులను ప్రారంభిస్తున్న మేయర్ లతాగౌడ్.

తుందని, ఈ శుద్ధి చేసిన నీటిని పైప్‌లైన్ ద్వారా హిమాయత్ సాగర్, కిస్మత్‌పూర్, పీరంచెరువు, బండ్లగూడ, హైదర్గాకోట్, గంధంగూడ గ్రామాల ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు కలుపుతారన్నారు. ఇందుకు జల మండలి అధికారుల నుంచి అన్ని అనుమతులు పొందామని, ఈ పని పూర్తవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దశాబ్దాల నుంచి హిమాయత్ సాగర్ జలాలను మన ప్రాంత ప్రజల అవసరాలకు సరఫరా చేయాలని స్థానికులందరూ డిమాండ్ చేశారని, వేలాది మంది ప్రజల కల నా హయాంలో తీరుతున్నందుకు సంతోషపడుతున్నానని మేయర్ లతాగౌడ్ స్పష్టం చేశారు.

రోటీబండా తండాపై ప్రభుత్వ దాడులు తీవ్రంగా ఖండిస్తున్నాం

**చిక్కడపల్లి, నవంబరు 11

రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్.

జవహర్ నగర్‌లో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్.

బేగంపేట నవంబరు 11,ప్రభాతవార్త

రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని,రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులను జీహెచ్ఎంసీ డీఈ మహేష్,ప్రకాష్ నగర్ వాటర్‌వర్క్స్ మేనేజర్ రామేశ్వర్‌లతో కల్సి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో 28లక్షల రూపాయలతో జరుగుతున్న పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని,పనులను వీలైనంత వేగంగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పులి మదన్,నమన్,మనోజ్, శ్రీధర్,శ్రీనివాస్ యాదవ్,కాలనీ ప్రశిడెంట్ కొత్త రమేష్,ప్రకాష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.పాన్ బజార్‌లో పాడైపోయిన మ్యాన్‌హోల్స్ స్థానంలో చేపట్టిన పనులను కార్పొరేటర్ ఈ సందర్భంగా పరిశీలించారు.అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు సురేందర్‌ని కార్పొరేటర్ పరామర్శించారు.సురేందర్ ఇటీవల ప్రమాదానికి గురై కాలుకు తీవ్ర గాయాలు కావడంతో కార్పొరేటర్ ఆయన్ను పరామర్శించి ధైర్యం చెప్పారు.కార్పొరేటర్ వెంట బీజేపీ సీనియర్ నాయకులు చీరె సత్యనారాయణ(శ్రీకాంత్) తదితరులు ఉన్నారు.

ముగిసిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలు

-ఉత్తమ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

సర్టిఫికెట్లు అందచేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ

ముషీరాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త: భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వసంతాల ఆవిర్భావ వేడుకలు ఘనంగా ముగిశాయి. గత మూడురోజులుగా నిర్వహించిన డైమండ్ జూబ్లీ వేడుకలు సోమవారంతో ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలసి హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 75 సంవత్సరాలలో వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌దేనని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు దేశభక్తి, సంస్కృతి, సాంప్రదాయాలపై శిక్షణ ఇస్తున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ కమీషనర్ బుర్రా వెంకటేశం, గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, ఎం.రాజగోపాల్, సి.జె.అరుణ్‌కుమార్, జి.పరమేశ్వర్, డి.జాన్ శామ్యూల్, లక్ష్మీనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు శ్యాం యాదవ్, బీజేపీ అధ్యక్షులు మహేందర్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు కిరణ్, ముచ్చకుర్తి ప్రభాకర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్లు, కెప్టెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి వినియోగదారులకు ఓటిఎస్ పొడిగింపు

బేగంబజార్,నవంబర్ 11 ప్రభాతవార్త: మంచినీటి వినియోగదారుల డిమాండ్ మేరకు ప్రభుత్వం ఓటిఎస్ 2024ను పోడిగించినట్లు హిందీనగర్ వాటర్‌వర్క్స్ మేనేజర్ కులశేఖర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని హిందీనగర్,కట్టెలమండి,తోఫ్‌ఖానా తదితర ప్రాంతాల మంచినీటి వినియోగదారులు తమ బకాయి బిల్లులను వసూలు చేసేందుకు ఈ పథకం ప్రవేశపెట్టింది.ఎంతో కాలంగా ఉన్న పెండింగ్‌లో ఉన్న నల్లా బిల్లుల్ని ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీలేకుండా చెల్లించే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు.పెండింగ్ బిల్లుల,అసలు పూర్తిగా కట్టి ఆలస్య రుసుం వడ్డీపై రాయితీ పొందాలన్నారు.బోగ్గులకుంట సెక్షన్ పరిధి లోని మంచినీటి ఓ.ఎస్.టి సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ మేనేజర్ కులశేఖర్ తెలిపారు.పరిధిలోని మంచినీటి బిల్లుల చెల్లింపు ఓ.ఎస్.టిని సద్వినియోగం చేసుకుని జలమండలి ఈ అవకాశాన్ని నవంబర్ 30వరకుపెంచినట్లు తెలిపారు.హన్‌మాన్‌టేకిడి, గౌలిగూడ, బడిచౌడి, బోగ్గులకుంట,అబిడ్స్,సుల్తాన్‌బజార్,ఇసామియాబజార్ తదితర ప్రాంతాలల్లో మంచినీటి వినియోగదారులు తమ పెండింగ్ బిల్లులను చెల్లించి అసలు మొత్తం కట్టి ఆలస్యరుసుము,వడ్డిపై రాయితీ పొందాలని కోరారు

పాఠశాల ఎదుట చెత్తను తొలగించిన జిహెచ్ఎంసి సిబ్బంది..

-వార్త కథనానికి స్పందన.

బేగంపేట నవంబరు 11,ప్రభాతవార్త

